క్లుప్తంగా

'ప్రగతిచక్ర' అవార్డులు



అవార్డులు అందుకున్న ఉద్యోగులతో ఆర్ఎం, తదితరులు

మధిర: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ మధిర డిపో ఉద్యోగులకు మంగళవారం ప్రగతిచక్ర అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం మాట్లాడుతూ..ప్రయాణికులకు మెరుగైన సేవ లందిస్తూనే సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, అధికారులు సంపత్‌కుమార్, జోత్స్న, మధిర డిపో మేనేజర్ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న నాగేశ్వరరావు

మధిర: మధిర ట్యాంక్‌బండ్ వద్ద మంగళవారం మధిర అసోసియేషన్ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు పురస్కరించుకుని ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆల్ ఇండియా జీవిత సభ్యులు మాధవరపు నాగేశ్వరరావు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన మరణానంతరం నేత్రాలను దానం చేస్తే మరి కొంతమందికి కంటిచూపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, చల్లా సత్యనారాయణ, రాంబాబు, శీలం శ్రీనివాసరెడ్డి, తూములూరి రాజా, పున్నయ్య, సతీష్, అబ్రహం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడిలో చిన్నారికి గాయాలు

బోనకల్: మండలంలోని మోటమర్రి గ్రామంలో మంగళవారం నాలుగేళ్ల చిన్నారి గొర్రాజు చరిష్మాపై వీధికుక్క దాడి చేసింది. ఆమె ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్క దాడి చేయడంతో చిన్నారికి తీవ్ర గాయమైంది. దీంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించారు.

స్కూల్ బ్యాగులు పంపిణీ



టై, బెల్టులు పంపిణీ చేస్తున్న దాతలు

వైరారూరల్: మండలంలోని పుణ్యపురం ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన షేక్.లతీఫ్ ఆధ్వర్యంలో ఎస్సై పుష్పాల రామారావు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు టై, బెల్టులు..
మండలంలోని రెబ్బవరం బీసీకాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు సనా, సొహైల్, స్థానిక ఉపాధ్యాయులు బీరెల్లి రామకృష్ణ సహకారంతో టై, బెల్టులు, బూట్లు, ఐడీ కార్డులను పంపిణీ చేశారు. హెచ్ఎం ప్రకాశం, ఏఏపీసీ చైర్మన్ కొత్త లక్ష్మీ, ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణ, బండి శ్రీను, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రికి ఫ్రిజ్..



ఫ్రిజ్ అందజేస్తున్న ఎస్సై రామారావు

వైరా: వైరా మున్సిపాలిటీలోని ఏరియా ఆస్పత్రికి సుమారిటన్స్ ఆఫ్ ది నేషన్ సంస్థ వారి సహకారంతో ఫ్రిజ్ బహూకరించారు. ఈ ఫ్రిజ్‌ను మంగళవారం ఎస్సై పి.రామారావు చేతల మీదుగా ఆస్పత్రి వైద్యాధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి జి.రామ్‌కుమార్, వైద్యులు డాక్టర్ బాబు, డాక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని నాగిలిగొండకు చెందిన ఓ వివాహితపై అదే గ్రామానికి చెందిన యువకుడు కొంతకాలంగా లైంగి వేధింపులకు పాల్పడుతున్నాడు. దీంతో వివాహిత ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగుల్‌మీరా తెలిపారు.

వినాయక చవితి శోభ..

నేటి నుంచి గణేష్ నవరాత్రులు
- మండపాలకు తరలిన విగ్రహాలు
- పత్రి, పూజా సామగ్రి కొనుగోళ్లు..



పత్రి కొనుగోలు చేస్తున్న మహిళలు



సత్తుపల్లిటౌన్: అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు, పూజా సామగ్రి

సత్తుపల్లిటౌన్: పూలు, పండ్లు, పత్రి, వ్రత సామగ్రి కొనుగోళ్లతో సందడి నెలకొంది. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ జోరు తవానలోనూ పూజా సామగ్రిని కొనుగోలు జోరుగా సాగాయి. దీంతో వినాయక చవితి శోభ సంతరించుకుంది. వాడవాడలా మండపాలు ముస్తాబయ్యాయి. గణనాథులను మండపాలకు తరలింపులో ఉత్సవ నిర్వాహకులు నిమగ్నమయ్యారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే ఏర్పాట్లలో ఉత్సవ కమిటీలు నిమగ్నయ్యాయి.

కొణిజర్ల: గణేష్ నవరాత్రి ఉత్సవాలకు గణనాథుడు సిద్ధమయ్యాడు. బుధవారం నుంచి 9 రోజుల



కల్లూరురూరల్: పత్రి అమ్మకాలు..

పాటు గణపయ్య ఊరూర పూజలందుకోనున్నాడు. మండలంలోని అన్ని మేజర్ పంచాయతీలతో పాటు తండాల్లో సైతం సెట్టింగ్‌లు ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి యువకులు కొణిజర్ల మండల కేంద్రానికి వచ్చి విగ్రహాలను భక్తి శ్రద్ధలతో గ్రామాలకు తరలిస్తున్నారు. దీంతో కొణిజర్ల సెంటర్‌లో సందడి వాతావరణం నెలకొంది.



కొణిజర్ల: తరలించడానికి సిద్ధంగా ఉన్న గణేష్ విగ్రహాలు

ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు కృషి..

వైరా: వైరా మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం నుంచి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులంతా కృషి చేయాలని తహసీల్దార్ కేవీ.శ్రీనివాస్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్సవాలపై మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్ , పోలీస్ , ట్రాన్స్‌కో, ఫైర్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

'భూ భారతి' సమస్యలు పరిష్కరించాలి



రికార్డులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్

ఏన్కూరు: భూ భారతి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూ భారతి, పెండింగ్ సమస్యలను జాప్యం లేకుంగా పరిష్కరించలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్.శేషగిరిరావు, డీటీ కిరణ్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

ముదిగొండ: హైవేపై సీసీ కెమెరాలు, రేడియమ్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులకు సీఐ మురళి సూచించారు. ఈ మేరకు ఖమ్మం-కోదాడ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రదేశాలను ముదిగొండ సీఐ మురళి, నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ కిరణ్, నేషనల్ హైవే ఓఅండ్ఎం మేనేజర్ తేజలు మంగళవారం పరిశీలించారు. ఇటీవల గోకినేపల్లి సమీపంలో జాతీయరహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు మృతి చెందడం తోపాటు రహదారిపై ప్రమాదాలు జరగడం వలన వారు ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హైవేపై ప్రమాద స్థలాలను పరిశీలిస్తున్న సీఐ మురళి, అధికారులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్క నాటుతున్న సీఐ మధు

బోనకల్: పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యతని మధిర రూరల్ సీఐ డి.మధు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలోని పురమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సై పి.వెంకన్నతో కలిసి పనస మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, గొప్పప లక్ష్యాలను ఏర్పచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, సంగాపు దుర్గాప్రసాద్, చిట్టంశెట్టి రాము, శ్రీనివాసరావు, చల్డి ప్రసాదరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన 'సాయిస్ఫూర్తి' విద్యార్థులు



ఉద్యోగాలు సాధించిన వారితో అధ్యాపకులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల వివిధ విభాగాల నాలుగో సంవత్సరం విద్యార్థులు ఎంకోర్ టెక్నాలజీస్‌లో ఉద్యోగాలు సాధించారు. ఇంటర్వ్యూకు 72 మంది హాజరుకాగా, 13 మంది రూ.3.50 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. వీరిని కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్న కుమారి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ యాకూబ్, విభాగాధిపతులు పాములు శేఖర్‌బాబు, కె.రామకృష్ణప్రసాద్ అభినందించారు.

గ్రామాలను పట్టించుకునే వారు కరువు..

కారేపల్లి: స్థానిక సంస్థలకు ఎన్నికలు లేక గ్రామాల సమస్యలను పట్టించుకునే కరువయ్యారని కారేపల్లి ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఐద్వా మండల సమావేశం మండల అధ్యక్షురాలు సూరబాక ధనమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం స్థానిక ఎన్నికలు వాయిదా మీద వాయిదా వేస్తు ప్రత్యేక అధికారులతో పాలన సాగిస్తుందన్నారు. పారిశుద్ధ్యం కుంటుపట్టడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు. మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసగాని నీలిమ, కరపటి రాంబాబు, బచ్చల బుచ్చమ్మ, పుష్పాల రమాదేవి, ఈసాల కౌలస్య, రమ్య, సుగుణ, అరుణ, లక్ష్మి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుడిలో చోరీకి యత్నం

తల్లాడ: మండలంలోని లక్ష్మీనగర్ ముత్యాలమ్మ ఆలయం ప్రధాన గేటు తాళం పగుల గొట్టి హుండీలోని నగదు దోచుకెళ్లేందుకు ప్రయత్నించారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ముత్యాలమ్మ ఆలయం ప్రధాన గేటు తాళం పగులగొట్టి, హుండీని పగులగొట్టేందుకు ప్రయత్నించారు. భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఆలయం ఉండటంతో వాహనాలు వస్తూ పోతుండటంతో హుండీనీ అక్కడే వదిలేసి వెళ్లారు.

జాతీయ రహదారిపై కారు బోల్తా

ముదిగొండ: ఖమ్మం-కోదాడ జాతీయ రహదారిపై ముదిగొండ సమీపాన మంగళవారం కారు బోల్తా పడింది. వరంగల్ జిల్లా నర్సంపేట నుంచి రాజు, రంజిత్‌కుమార్ కారులో విజయవాడ వెళ్తున్నారు. హైవేపై ముదిగొండ సమీపాన ప్రమాదవశాత్తు కారు బోల్తా పడడంతో వీరిద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఆస్పత్రికి తరలించగా, పోలీసులు వివరాలు సేకరించారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి..

వైరా: సెయింట్ మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైరా శారద నర్సింగ్ హోం ఎదుట ఉన్న మదర్ థెరిస్సా విగ్రహానికి మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఎస్సై పుష్పాల రామారావు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ డి కోటయ్య, పూర్ణకంటి రామారావు, ఫణితి సైదులు, ఓర్సు శ్రీనివాసరావు, గోపాలరావు, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ కొర్లపాటి జోజి, పారుపల్లి కృష్ణారావు, డాక్టర్ పూర్ణకంటి నాగేశ్వరరావు, సిస్టర్ సుమ, సిస్టర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు



వైరా: నివాళులర్పిస్తున్న ఎస్సై, నాయకులు

నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, శ్రీనివాసరావు, చల్లగుళ్ల కృష్ణయ్య, ఎండి.కమల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మదర్‌థెరిస్సా ఎంతోమంది అనాథలకు ప్రేమ పంచారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలో మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తల్లాడ: తల్లాడ రింగ్‌రోడ్డు సెంటర్‌లో మదర్ థెరిస్సా హెల్పింగ్ హ్యాండ్స్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు ఫణీంద్ర, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కోడూరి నాగేశ్వర్‌రావు, ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.



సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలో..



తల్లాడలో..

మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలి

మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని పలువురు వక్తలు సూచించారు. ఈ మేరకు మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పాఠశాలల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరి పాటుపడాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



సత్తుపల్లిటౌన్: ప్రతిమలు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



మధిర: విగ్రహాలు తయారుచేస్తున్న విద్యార్థులు



సత్తుపల్లిరూరల్: అటవీశాఖ ఆధ్వర్యంలో..



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..



కల్లూరు: విగ్రహాలను పంపిణీ చేస్తున్న నాయకులు



వైరారూరల్: పంపిణీ చేస్తున్న ఎంఈఓ

లక్ష్యసాధనతో ముందుకెళ్లాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

పెనుబల్లి: కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెపొందించుకోవాలని, లక్ష్యసాధనతో కష్టపడి చదువుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని అడవిమల్లెల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినులకు పర్సనాల్టీ డెవలప్‌మెంట్‌పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు చదువే స్థిరాస్తని, లక్ష్యంతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యనారాయణమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

గ్రావెల్ తోలకాలపై స్పందించాలి



ట్రాక్టర్లను అడ్డుకుంటున్న సీపీఎం నాయకులు

ఎర్రుపాలెం: అక్రమంగా గ్రావెల్ తోలకాలపై అధికార యంత్రాంగం స్పందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాడవు ప్రభాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో అక్రమంగా ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ తోలకాలను అడ్డుకున్నారు. గ్రావెల్ అక్రమ తోలకాలను అడ్డుకోవడంలో అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలవుతున్నారన్నారు. నాయకులు గామాసు జోగయ్య, చిత్తారు కిశోర్, నాగేశ్వరరావు, దివ్వెల వీరాంజనేయులు, యడ్ల సంగయ్య, కోట చిన్న వెంకయ్య, గండేపల్లి కోటేశ్వరరావు, చిత్తారు కృష్ణ, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ముదిగొండ: వేదాస్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు పొందిన శ్రీరామోజు అరుణాదేవిని ముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కాశీశ్వరరావు మాట్లాడుతూ... అరుణాదేవి పాఠశాలలో రూ.23 వేలతో మైక్, కిటికీలు ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించారన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

మధిర: ప్రతీ ఉద్యోగి విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని మాటూరు హైస్కూల్ హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి అన్నారు. మాటూరు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా వెళ్లిన సాయి కృష్ణమాచార్యులను మంగళవారం మాటూరు పాఠశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఇబ్రహీం, సునీత, శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, ప్రసాద్, ఇసాక్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న బషీరుద్దీన్

వైరా: ఈ నెల 31 న ఖమ్మం మంచికంటి భవన్‌లో నిర్వహించే డీవైఎఫ్ఐ 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం వైరాలో జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకాశాలు కలిపించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకు యువత కృషి చేయాలన్నారు. సత్తెనపల్లి నరేష్, విజయ్, కూరపాటి శ్రీను, అజయ్, కిషోర్, నరేష్, ప్రదీప్, సురేష్ పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలించొద్దు

కల్లూరు: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లికి తరలించొద్దని కోరుతూ మంగళవారం లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ కరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ మాట్లాడుతూ... 20 ఏళ్లుగా ఈ ప్రాంత గిరిజన బిడ్డలు ఈ హాస్టల్‌లో విద్యను అభ్యసిస్తున్నారని, అలాంటిది ఇప్పుడు ఆకస్మికంగా సరికాదన్నారు. ఈ పాఠశాలలో ఇటీవల రెండు సార్లు ఫుడ్ పాయిజన్ అయితే మొదటి వార్డెన్ సస్పెన్షన్ చేసి, తర్వాత వంటవారిని బదిలీచేసి పూర్తి స్థాయిలో విచారణ జరపలేదని ఆరోపించారు. పీఓ, సబ్ కలెక్టర్లు విచారించి సదుపాయాల నిమిత్తం రూ. 10 లక్షలు మంజూరు చేసారని, ఇప్పుడు అకస్మాత్తుగా పాఠశాలను తరలించాలని ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ కృష్ణ, బానోత్ నందు, భూక్యా రవి, భూక్యా శ్రీను, మనోజ్, శంకర్, వంశీ, భూపతి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 మధిర ఎస్.కె. సైదులు - 90524 34278
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎస్. జయరాజు - 96528 68642